
# కొత్త చొక్కా

— రసరాజు




తూర్పు తెల్లవారింది.

అప్పటికే – సంతపాకలో – సందడి మొదలయింది.

ఒకమూలగా సాధుతాతయ్య తంబురా వేసుకొని తత్వాలు పాడుకొంటున్నాడు...

రంగదాసు మరో పక్కగా కూర్చొని ముఖానికి రంగు పూసుకొంటున్నాడు...

కుంటోడు పరేపరి– పందు కోతికి పువ్వులగోమ తొడుగుతున్నాడు...

సీతాలు తాబేలుకి కుంకుమబొట్లు పెడుతూ కూర్చుంది...

చివరి పనుల్లో వాళ్ళు మునిగిపోయారు. చిటాప్పి–అక్కడొక సిన్నోడే కనిపించడం లేదు!...

"సిన్నోడేడిరా..." గోగులయ్య మూలుగుతూ అన్నాడు–కుంటోడితో.

"యేమోరా అయ్య..."

"అసలు రాత్తిరొచ్చేడా పాకలోకి..."

"వచ్చి పడుకొన్నాడుగందా..."

"అదేటి సిన్నోడు!"– రోడ్డుపై ...రుషుడిలా మెరిసిన సిన్నోణ్ని, చిటుక్కున చూపించింది సీతాలు.

సిన్నోడు రోజూకంటె ముందే లేచే డిస్నేళ. చద్దికూడు తినేసి – అప్పుడే సర్వేవయ్య బడ్డీదగ్గిర "డ్రాపటీ" చప్పరిస్తున్నాడు. సిన్నోడు లేకపోతే సంతపాకలో జనానికి– అసలు బతుకుతున్నట్టే అనిపించదు ... అంతగా అతుక్కుపోయాడు? పల్లాటి ఉంగరాల జుట్టు, అంతకంటే నల్లగా బండబారిన శరీరం – గుండ్రని పల్లాటి కళ్ళు. వేరేడు పండులా ఉన్నా – అందంగా– శీనిగా– ఉంటాడు. అనాధగా విప్పుడు రోడ్డున పడ్డాడోగాని, అప్పుడే నూనూగుమీసాల వయసులో పడ్డాడు. "...ఏరా సిన్నోడా! రాత్తిరేడకుబోయి వావా!"– సిన్నోడు పాకలోకి అడుగు పెడుతుండగా కుంటోడు పలకరించాడు.

"డిష్యుం.. డిష్యుం..." – పిడికిళ్ళు బిగించి అభినయం చేశాడు సిన్నోడు.

"స్టంటు సినిమాకా..."

ఒక్కసారి హీరోనవ్వు విసిరి–రివ్వున – పాకలో తనదంటూ ఏర్పరచుకొన్న జాగా దగ్గిరికెళ్ళిపోయాడు తీరిగా సిన్నోడు.

...మీ నుంచి పొడుగాటి గోనె సంచెను తీసికొని, బీడికి నిప్పు ముట్టించాడు.

పాకలోకి ఒక్కసారి పరకాయించి సూశాడు...

అందరూ– రోడ్డుపై పడ్డానికి సిద్ధంగా ఉన్నారు.

సిన్నోడు గట్టిగా మూడుదమ్ములు లాగి –సంచి దులిపాడు.

...పంచదారమిల్లు కూత పెట్టింది!

సాధుతాతయ్య తంబురా తీసికొని– పాక బయటికొచ్చాడు...

రంగదాసు రోడ్డెక్కాడు...

కోతిని తీసుకొని కుంటోడూ– ఆ వెనకాల సీతాలూ– అందరూ విడివిడిగా రోడ్డున పడ్డారు.

సిన్నోడు- చివరిదమ్ములాగి–ఉత్సాహంగ ఈలవేసుకొంటూ – తనూ రోడ్డెక్కాడు.

* * *

పగలంతా పాదయాత్ర చేసి – సూర్యుడస్తమించే వేళకి – కాళ్ళీడ్చుకొంటూ వచ్చే రకరకాల బిచ్చగాళ్ళకి–ఆదివారం మినహా – ఆ సంతపాక ఒక్కటే అనాధ శరణాలయం.

గేయాలు పంపేవారు వాటితో తపాలా కార్డు జత పరచవలసి వుంటుంది. గేయాలు త్రిప్పి పంపబడవు. గేయాలు, కవితలు సాధ్యమైనంత క్లుప్తంగా వుండటం మంచిది —సం.

దీర్ఘవ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును. వరిబీజము(బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ-రండి.

డా॥ దేవర, ఫోన్ 551,
మార్వాడి గుడివద్ద, తెనాలి.

బ్రాంచి : 5వ లైను, బ్రాడీపేట గుంటూరు-2

దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత-డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17.

అంబడిపూడి పుస్తకాలు

1. మీరు ఇంగ్లీషులోనే మాట్లాడండి 2. మేనర్స్ 3. మీరు హిందీలోనే మాట్లాడండి 4. లోకజ్ఞానం 5. ఆకాశ ప్రమాదాలు. ఈ పుస్తకాలు చదివితే ఇంట్లోనే కూర్చుని తేలికగా ఇంగ్లీషు, హిందీ అక్షరం ముక్క రాకపోయినా మాట్లాడగలరు. ప్రపంచ విషయాలు తెలుస్తాయి. రు. 13/- మనిఆర్డరు ద్వారా పంపిన వారికి పంపుతాము. (V. P. పద్ధతి లేదు.) డబ్బు ముందుగా పంపాలి.

జలజ ప్రచురణలు,
విజయవాడ — 3.

దానిమట్టూ ఎప్పుడూ విడతెగని రొమ్ముకంపు...

చెవులు చిల్లులు పడేలా కుక్కల అరుపులు...

పందుల కొట్లాటలు...

ఆ పాకలో జనానికందరికీ సిన్నోడు తల్లో నాలిక. అందరికీ వల్లమాలిన మమకారం. పాకలో వచ్చిన గొడవలన్నిటికీ సిన్నోడే పరిష్కారమార్గం చూపుతుంటాడు. సిన్నోడు లేందే ఎవ్వరికీ కాలక్షేపం కాదు. ఎవరికైనా రోగం— రొష్టూ వస్తే గవర్నమెంటు హాస్పిటలకెళ్ళి— మందు తెచ్చి —వాళ్ళకి సేవచేసేవరకు నిద్రపోడు! హుషారుగా తప్ప ఉసూరుమంటూ ఉండటం — సిన్నోడికి తెలీనే తెలీదు. రాత్రి పడిందంటే— అందరూ భోంచేశాక— సిన్నోడు గ్రామ రామాయణం ప్రారంభిస్తాడు. ఏ వీధిలో— ఏంజరిగింది— ఎలా జరిగింది— పూసగుచ్చినట్లుగా ఒక్కోటీ ఆసక్తిగా చెబుతుంటాడు. ఒకోరోజు గ్రామరామాయణానికి స్వస్తిచెప్పి— కేవలం సినిమా కథలే చెబుతుంటాడు సిన్మా గొడవలంటే పాకలో జనానికి భలే మోజు! బతిమాలి మరీ చెప్పించుకుంటారు. ఎక్కడా ఏదీ మర్చిపోకుండా బహు చాకచక్యంగా సిన్మారీళ్ళు కళ్ళెదుట తిప్పుతాడు సిన్నోడు.

సిన్నోడికీ, పాకలో మసిలే మిగతా జనానికీ— సంపాదనా మార్గంలో ఎంతో తేడా వుంది! అసలు సిన్నోడు ఎన్నుకున్న పద్ధతే వేరు!...

పొద్దు పొడవకుండానే— రాత్రి దాచుకొన్న "చద్ది"ని తినేసి— ఆ తర్వాత హుషారుగా ఉండటానికి బడ్డీ టీ తాగి— అప్పుడు రోడ్డెక్కుతాడు సిన్నోడు. ఆ నిమిషం నుండే సిన్నోడి సంపాదన మొదలవుతుంది.

ఒక పొడుగాటి గోనెసంచెను సంపాదించుకొన్నాడు. మిల్లు కూయగానే-రోడ్ల మీద పడి— దొరికిన చెత్త కాగితాలన్ని సాయంత్రంపడే వరకు సంచినిండా నింపుకొని, మసీదు పక్క కొట్టు దగ్గిర అమ్ముతుంటాడు. అర్ధరూపాయో, రూపాయో మిగుల్చుకొని మిగతా పైసల్ని పాకలోకి తీసుకెళ్ళి సీతాలు చేతికిస్తుంటాడు. సీతాలు ఆ డబ్బులతో— తనతోపాటు సిన్నోడికీ వండి పెడతుంది.

సూర్యుడు నడినెత్తిమీదకొచ్చాడు. ఎండ

# కొత్త ఛాకా

మండిపోతోంది. రోడ్లమీద జనసంచారం క్రమంగా మందగించింది. సిన్నోడు మెయిన్ రోడ్డు ఆ పొడుగునుంచి ఈ పొడుగు వరకు భుజంపై సంచి వేసుకొని కళ్ళు కాయల్లా చేసుకొని చెత్త కాగితాలకోసం వెతకటం ప్రారంభించాడు. ఆనేం ఖర్మ... సంచిలో కనీసం నాల్గోవంతు చెత్త కూడ నిండలేదు. ఇదేపని మొదలెట్టిన కొత్త కుర్రాళ్ళు ఇద్దరు ముగ్గురు బస్టాండు సమీపంలో తన కెదురు పడటం సిన్నోడు చూశాడు. ఈ నాటి తన అసంతృప్తికీ, నిరుత్సాహానికీ వాళ్ళే కారకులు అని గ్రహించడానికి తనకి ఎంతో సేపు పట్టలేదు. "ఎవరి పొట్ట వాళ్ళది.." అని సరిపెట్టుకొన్నాడే తప్ప మరోరకంగానూ అసూయ పడలేదు. కాని, సిన్నోడి మనసులో కలకలం బయల్దేరింది. రేపట్నుంచి కాగితాలు ఇలాగే దొరికితే తన బతుకు ఏం గాను?... ఎవర్నీ దేహీ అని అర్ధించకుండా బతకాలన్న తన ఆశయాన్ని ఏ గంగలో కలపాలి?... కష్టపడి పనిచేసేటంత పరిస్థితి కూడ తనకు భగవంతుడు కల్పించలేదు!... పొట్టకోస్తే అక్షరం ముక్క రాని తనకి— పైగా ఒక చెయ్యి కూడా అవిటి!

...ఐదు గంటలయింది.

సిన్నోడు మసీదు పక్క ఫకీరయ్య కొట్టు దగ్గిరకెళ్ళేడు. అప్పటికే ఆ ముగ్గురు కుర్రాళ్ళు చెత్త కాగితాలు తూకం వేయించి డబ్బులు పుచ్చుకొంటున్నారు.

సిన్నోడు సంచి గుమ్మరించాడు— నీరసంగా.

ఫకీరయ్య అడిగాడు— "ఏంట్రా సిన్నోడ... దేశంలో చెత్త కూడా కరువైపోయిందేట్రా!" అని.

సిన్నోడు చిరునవ్వు నవ్వి ఊరుకున్నాడు కుర్రోళ్ళని చూస్తూ. ఫకీరయ్య చెత్తను తూకంవేసి— రూపాయిబిళ్ళ చేతిలో పెట్టాడు. సిన్నోడి మనస్సు చివుక్కుమంది. వృత్తి మొదలు పెట్టాక, యింత తక్కువ డబ్బులెప్పుడూ తన చేత్తో పుచ్చుకోలేదు.

...ఇదే ప్రాప్తం అనుకొని సంతపాకవేపు నడిచాడు దిగులుగా సిన్నోడు.

ఆ రాత్రి సిన్నోడు సంతపాకలో జనానికి ఏ కథా చెప్పలేదు. చెప్తే తన